ఘనంగా మైసమ్మ తల్లి జాతర

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 21: మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆదివారం మైసమ్మ తల్లి ఆలయ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మా జగన్‌రెడ్డి, మేడ్చల్ పీఏసీఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, జగన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ జైపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్ భాను తదితరులు పాల్గొన్నారు.

'రాగిడి'ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

- మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం
- పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, ఏప్రిల్ 21: మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాషా, కార్పొరేటర్ జె. ప్రభుదాస్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీర్వాదంతో మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతీ ఒక్కరు ఐక్యంగా పని చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఇన్‌చార్జి జహంగీర్ పాషా మాట్లాడుతూ ప్రాంతేతరులు మల్కాజిగిరి నియోజకవర్గం ఎంపీ బరిలో ఉన్నారని మన ప్రాంత వాసి అయిన రాగిడి లక్ష్మారెడ్డిని మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మధుముదిరాజ్, ఉల్లెం బాల్‌రాజ్, జంపాల్‌రెడ్డి, భూపతి అశోక్, మల్లారెడ్డి, కత్తుల రాజ్‌కుమార్, మల్లేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, పూస రమేష్, భాగ్యమ్మ, పర్వీన్, భారతి, జ్యోతి, కుమార్, బాలనర్సింహ, శేఖర్‌గౌడ్, నిస్సార్ ఆహ్మద్‌గోరి, దండెం నరెందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకనబర్చిన సీఐకి రివార్డు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 21: రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పలు కేసులను ఛేదించిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ట్రాన్స్‌కో) ఏ.నర్సింహస్వామికి రాచకొండ కమిషనర్ డా. తరుణ్ జోషి రివార్డును అందజేశారు. తార్నాకలోని ఐఐసీటీలో పోలీసు రివార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ తరుణ్‌జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సీఐ (ట్రాన్స్‌కో) ఏ.నర్సింహస్వామి మాట్లాడుతూ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేను చేసిన పలు కీలకమైన కేసుల కృషికి ప్రతిఫలంగా రివార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

సీపీ తరుణ్ జోషి నుంచి రివార్డును అందికుంటున్న సీఐ ఏ. నర్సింహస్వామి

క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం..

క్రీడాకారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్, ఏప్రిల్ 21: క్రీడాకారులకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ చిలుకానగర్‌లో విక్టరీ షోటోకాన్ కరాటే డో ఇండియా జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే క్రీడాకారులకు తనవంతు సహకారం అందజేస్తామన్నారు. ఎంబీబీఎస్ చదివే క్రీడాకారులు ఉంటే తానే ఫీజులు చెల్లిస్తానని పేర్కొన్నారు. ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడంతోపాటు, ఆత్మరక్షణలో కరాటేకు మించి న క్రీడ మరొకటి లేదన్నారు. కరాటే మనిషిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలని ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విక్టరీ కరాటే ఫౌండర్ మల్లికార్జున్‌గౌడ్, అధ్యక్షుడు మేకల సత్యనారాయణ, చైర్మన్ సదాశివుడు,అశోక్, సంజయ్,శంకర్,శ్రీనివాస్,ప్రసాద్, మహేష్,మల్లేష్,కిరణ్‌నాయక్ ఉన్నారు.

ఉప్పల్‌లో బీఆర్ఎస్ నేతల ప్రచారం

ఉప్పల్, ఏప్రిల్ 21: ఉప్పల్ డివిజన్‌లో బీఆర్ఎస్‌పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆదివారం ఇంటింటికీ లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కరపత్రాలు అందజేస్తూ, ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో నిర్వాహకులను కలిసి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు మహేందర్, నర్సింహారెడ్డి, కిశోర్, నిరంజన్‌చారి, నాగరాజు, కిరణ్, శేఖర్, శ్రీనివాసచారి, సురేష్, ప్రభాకర్, రాంరెడ్డి, సతీష్‌పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

బాల్యం నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఏప్రిల్ 21: బాల్యం నుంచే చిన్నారులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. చిలుకానగర్ హేమనగర్‌లో డిస్నీ జూనియర్స్ స్కూల్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించేవిధంగా ఆధునిక వసతులు, సాంకేతికతో కూడిన విద్యాలయాల ఏర్పాటు అవసరమన్నారు.కార్యక్రమంలో నేతలు నీలంరెడ్డి, నిర్వాహకులు స్వర్ణలత, స్వాతి పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వడం హర్షణీయం

చర్లపల్లి, ఏప్రిల్ 21:విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వడం హర్షణీయమని అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి ద్రోనవల్లీ హారిక పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కుషాయిగూడలోని ఆదివారం అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ జగన్మోహన్‌రావుతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈఓ మదన్‌మోహన్‌రావు, స్కూల్ ఫైనాన్స్ డైరక్టర్ రామారావు, ప్రిన్సిపాల్ రితిక,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి హారిక

కానిస్టేబుల్స్‌కు ఉన్నతాధికారుల ప్రశంసలు

కీసర, ఏప్రిల్ 21: క్రషర్ క్వారీ గుంతలో పడి ఇంటర్ విద్యార్థి అభినవ్ మృతితో సహాయక చర్యలో కీలకపాత్ర పోషించిన కీసర పోలీసులను పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసించారు. శనివారం కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని క్వారీ గుంతలో ఈసీఐఎల్ శ్రీ చైతన్య కళాశాల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థి పడి మృతిచెందాడు. క్వారీ గుంతలో మునిగిపోయిన విద్యార్థిని బయటికి తీయడానికి గజ ఈతగాళ్లు లేకపోవడంతో నేరుగా కీసర పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కృష్ణ, శ్రీకాంత్ కానిస్టేబుళ్లు క్వారీ గుంతోలోకి దిగి మృతదేహం కోసం దాదాపు రెండున్నర గంటల పాటు గాలించి అభినవ్ మృతదేహాన్ని బయటికి తీశారు. ఈ విషయం తెలుసుకున్న రాచకొండ పోలీసుఉన్నతాధికారులు కానిస్టేబుల్స్ శ్రీకాంత్, కృష్ణలను అభినందించారు.

రంగస్థల కళాకారులను ఆదరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 21: రంగస్థల కళలను కాపాడుకోవాలని, కళాకారులను ఆదరించాలని ప్రముఖ రంగస్థల నటుడు మొవ్వా దేవనాథ సూరి అన్నారు. కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషత్ ఆడిటోరియంలో రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్, శ్రీ పూర్ణేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శించిన 'శ్రీకృష్ణరాయభారం, గయోపాఖ్యానం' నాటకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దేవనాథ సూరి మాట్లాడుతూ రంగస్థలానికి పూర్వ వైభవం తీసుకరావాలన్నారు. కృష్ణుడిగా వెంకటయ్య, దుర్యోధనుడిగా నాగేశ్వర్ రావు, అర్జునుడిగా కె.శివప్రసాద్, నారాయణ స్వామిలు తమ పాత్రలతో శ్రోతలను రంజింపజేశారు. కాగా, హార్మోనియం అడవి రాముడు, మంగపతి అందించారు.

నేడు కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, ఏప్రిల్ 21: కీసరగుట్టలో స్వామివారికి సోమవారం గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు. భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

నార్త్ అల్వాల్ సిటీలో మౌలిక వసతులు కల్పించాలి

అల్వాల్ సర్కిల్ బతుకమ్మకుంటలో నార్త్ అల్వాల్ సిటీ ఆవిర్భావ సమావేశంలో మేనిఫెస్టోను విడుదల చేస్తున్న కాలనీల నాయకులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 21: నార్త్ అల్వాల్ సిటీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని నాయకులు కోరారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ బతుకమ్మకుంటలో అల్వాల్ సిటీ ఆవిర్భావ సమావేశంలో మేనిఫెస్టోను విడుదల చేసి తమ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇరవై కాలనీల కార్యవర్గ సభ్యుల సమ్మతితో సమైఖ్యంగా నార్త్ అల్వాల్ సిటీ ఆవిర్భావించిందని అన్నారు. మంగపురం, సాయిబాబానగర్, ఎఫ్‌బీ నగర్, మంజీరానగర్, భూపతినగర్, బీఆర్ రావు నగర్, చిన్నన్నతోట, ఓంసాయినగర్, భవాణినగర్, సిటిజన్‌కాలనీ, హెచ్ఎంటీ ఆఫీసర్స్‌కాలనీ, అల్వాల్ హీల్స్, పంచశీలకాలనీ, శక్తి గణేష్‌నగర్, అరవింద ఎన్‌క్లేవ్, ప్రగతిశీల ఎన్‌క్లేవ్, గురుకుల ఆవెన్యూ, పెసిడెన్సికాలనీ, శ్రీని ఎన్‌క్లేవ్, ఎస్ఎన్ రెడ్డి ఎన్‌క్లేవ్ కాలనీలు సంయుక్తంగా 'నార్త్ అల్వాల్ సిటీ'గా ఆవిర్భవించాయన్నారు. నార్త్ అల్వాల్ సిటీలోని సమస్యలను పరిష్కరించడానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పరిష్కరించడానికి తమకు హామీ ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ ఉత్తర ప్రాంతాలను మెట్రో రైల్ ఫేజ్ 2లో సౌకర్యం కల్పించాలని, లయోలా కాలేజీ వద్ద రైల్వే ఎంఎంటీఎస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, జి.మహేందర్ రెడ్డి, రాకేష్‌రావు, భూపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్, ఏప్రిల్ 21: శిల్పారామంలో వసంత సంగీతోత్సవం, కూచిపూడి నృత్యాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కీర్తనలు, అచ్యుతం కేశవం, అలోకయే బాలకృష్ణన్, జయజయ గణనాథ, బ్రహ్మమురారి, గరుడ గమన పాటలను అలపించారు. తాండవ నృత్యకారి, మూషిక వాహన, బ్రహ్మాంజలి, రామదాసు కీర్తన, కొమ్మలాలా,శివతాండవం అంశాల్లో కూచిపూడి నృత్యాలు చేశారు. కళాకారుల నృత్య, కీర్తనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

కళాకారుల నృత్యప్రదర్శనలు

దళితులను అవమానపరుస్తున్న కాంగ్రెస్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 21: మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు దళితులకు సముచిత స్థానం ఇవ్వకపోవడమే కాకుండా, అవమానపరుస్తున్నారని రాష్ట్ర మాదిగ జేఏసీ నాయకులు ఆరోపించారు. ఆదివారం ఘట్‌కేసర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఎండీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐతే సాయన్న మాదిగ, మాదిగ జేఏసీ అధికార ప్రతినిధి ఎర్రవెల్లి కృష్ణమాదిగ, ఎమార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారం అంజయ్య మాదిగ, బొడ్డు నర్సింగ్‌రావు మాదిగ, మారుపాక సతీష్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ తదితరులు మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమంలో మాదిగ వర్గానికి చెందిన నాయకుడు రాపోలు రాములును కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పలు కార్యక్రమాల్లో చిన్నచూపు చూస్తూ అవమాన పరుస్తున్నారని పేర్కొన్నారు. 1994 నుంచి నియోజకవర్గంలో ప్రజాక్షేత్రంలో రాపోలు రాములు ఉంటున్నాడని,అప్పట్లో సీనియర్ నాయకుడు దేవేందర్ గౌడ్‌కు, బీఎస్పీ నుంచి రాపోలు రాములు గట్టి పోటీ ఇవ్వడం జరిగిందని వివరించారు.ఇలాంటి నాయకుడిని కార్యక్రమాల్లో కాంగ్రెస్ నేతలు నిర్లక్ష్యం చేయడం మంచి ది కాదన్నారు.నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లో సీనియర్ దళిత నాయకుడైన రాపోలు రాములుకు సరైన స్థానం కల్పించాలని అన్నారు. లేదంటే నియోజకవర్గంలోని మాదిగలు కాంగ్రెస్‌కు దూరమవుతారని హెచ్చరించారు.

ఘట్‌కేసర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాదిగ జేఏసీ నాయకులు.

పథకాలను ప్రజలకు వివరించాలి

చర్లపల్లి, ఏప్రిల్ 21: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి పేర్కొన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విజయ డెయిరీ ఉత్పత్తులు అమ్మకాలు ప్రారంభం

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో తెలంగాణ విజయ డెయిరీ ఉత్పత్తుల అమ్మకాల అవుట్‌లెట్‌ను టౌన్‌షిప్ అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు ఆదివారం ప్రారంభించారు.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కొండయ్య, సత్యనారాయణ, మంజుల,శశిధర్‌లాల్, భగవాన్,శశి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ఎంపికైన అథ్లెటిక్స్ మేడ్చల్ జిల్లా జట్టు.

శామీర్‌పేట, ఏప్రిల్ 21: విద్యార్థులైన క్రీడాకారులు క్రీడా పోటీల్లో తమ ఉత్తమ ప్రతిభను కనబరచాలని అప్పుడే విజయాలు సాధ్యమౌతాయని అథ్లెటిక్స్ కార్యదర్శి కూరపాటి రాజశేఖర్ అన్నారు. ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ హకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అండర్-14, 16, 18, 20 బాల బాలికల విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ నెల 28న సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీల్లో జిల్లా తరపున ఈ జట్టు పాల్గొంటుందన్నారు. క్రీడాకారులు మెళకువలతో క్రీడాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ అశోక్‌కుమార్, సహాయ కార్యదర్శి శేఖర్, తెలంగాణ క్రీడా పాఠశాల పీఈటీ గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి:మేయర్

మేడ్చల్, ఏప్రిల్ 21 : పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 5వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అందరితో చర్చించి, 5వ డివిజన్ అధ్యక్షుడిగా మునికుంట్ల కిరణ్‌కుమార్ గౌడ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ త్వరలో డివిజన్ పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోచయ్య, మధుసూదన్ రెడ్డి, అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్, నాయకులు బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, జావీద్‌ఖాన్, జోగిరెడ్డి, సత్యనారాయణ గౌడ్, ప్రదీప్‌కుమార్, ప్రమోద్‌కుమార్, రాజు, మల్లేశ్ యాదవ్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, నాయకులు

కట్టమైసమ్మ ఆలయంలో.. హుండీ చోరీ

రామంతాపూర్,ఏప్రిల్ 21: రామంతాపూర్ ప్రధాన రోడ్డులో ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో ఉన్న హుండీలు చోరీ జరిగాయని ఆలయ చైర్మన్ వెంకట్‌రావు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి ఆలయం మూసేసిన పూజారి ఇంటికి వెళ్లారు. ఉదయం ఆలయానికి వచ్చే సరికి హుండీలు పగులగొట్టి ఉండంతో విషయాన్ని వెంకట్‌రావు తెలిపారు. హుండీలో ఉన్న సుమారు లక్ష రూపాయలు చోరీ జరిగాయని వెంకట్‌రావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థి దశే... భవిష్యత్తుకు మార్గ నిర్దేశం

జవహర్‌నగర్, ఏప్రిల్ 21: విద్యార్థి దశే భవిష్యత్తుకు మార్గ నిర్దేశమని, సహజ సిద్ధమైన వాతావరణంలో చదువును అభ్యసించి ఉన్నతంగా రాణించాలని సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ అనిల్‌మింజు అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ అరుంధతినగర్‌లో సీఆర్‌పీఎఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యంలో పాఠశాల వార్షిక 'అవార్డ్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ అనిల్‌మింజు హాజరై మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ పాఠశాల క్రమశిక్షణకు నిలయంగా నిలుస్తుందన్నారు. అనంతరం సీసీఏ, ఒలింపియాడ్స్, క్రీడలు, అకాడామిక్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటరాజు, హెచ్ఎం ఆశాజికుమార్, సభినాటి క్రోస్, నవనీతరాణి, చంద్రశేఖర్, కిషోర్‌కుమార్, రమణమూర్తి, ఈశ్వర్‌రావు, గోపాలకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలైన చిన్నారులతో సీఆర్‌పీఎఫ్ పాఠశాల బృందం

ప్రజా ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం

శామీర్‌పేట, ఏప్రిల్ 21: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం చేశారు. తూంకుంట మున్సిపాలిటీ అంతాయిపల్లిలో ఈ నెల 22న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న సభా ప్రాంగణాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు పర్యవేక్షించారు. సభ స్థలి, హెలిప్యాడ్, ర్యాలీ నిర్వహించే ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు చోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అడిషనల్ సీపీ పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. లక్ష మందితో నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభ ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, వెఎస్.గౌడ్, నర్సింలుయాదవ్, శ్రీకాంత్‌యాదవ్, కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ముజీబ్, మాజీ జడ్పీటీసీ బాలేశ్, బన్నీ, మైపాల్‌రెడ్డి, రమేశ్, టీఆర్.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హనుమంతరావు

పార్టీలకు ప్రజా సంక్షేమం ప్రధానం..

మోసపూరిత వాగ్దానాలు కాదు

నేతి రాజాకు కండువా కప్పి, బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ సత్యనారాయణ

దుండిగల్, ఏప్రిల్ 21: రాజకీయ పార్టీల కు ప్రజా సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని, మోసపూరిత వాగ్దానాలు, స్వార్థ రాజకీయా లు కాదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. సూరారం డివిజన్(129) టీఎస్ఐఐ సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలోబీజేపీ సీనియర్ నాయకులు, టీఎస్ఐఐసీ కాలనీ మాజీ అధ్యక్షులు నేతిరాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హామీలను మించి అభివృద్ధి చేశామని, కాని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరిచారని ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, నాయకు లు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రహమాన్, సాంబ శివరావు, పాల్గొన్నారు.

'సీనియర్ సిటిజన్స్'కు ఎమ్మెల్యే అభినందన

దుండిగల్, ఏప్రిల్ 21: సూరారం కాలనీ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ సీనియర్ సిటిజన్స్ భవనంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీని ఇటివల ఎన్నుకొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నూతన కమిటీ సభ్యులను ఆదివారం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. బహదూర్‌పల్లిలో కొత్తగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఈశ్వర్ విల్లాస్‌లో ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT : AT :: MALKAJGIRI
O.S. No. 383 of 2020

Between:-
Smt. B. Suguna and 4 others ....**Plaintiffs**
And
Smt. Gyara Padma and 2 others. ....**Defendants**

To,
1. Smt. Gyara Padma, W/o. Sri Chiranjeevi, Hindu, Aged: 27 years, Occ: Household, R/o. H No. 11-78/2,Ambedkar Nagar, Ghatkesar, Medchal- Malkajgiri District, Telangana State.
2. Sri. Choppari Ganesh, S/o. Sri Choppari Yadagiri, Hindu, Aged: 27 years, Occ: Business, R/o. H No. 1-4, Thallagudem, Yadagirigutta, Peddakandukur, Yadadri Bhuvanagiri District, Telangana State.

Sir's,
Please take notice that my Client's Smt. Gyara Padma & 4 Others has filed the above Suit for Declaration, Cancellation of Sale deeds and Permanent injunction against you both addressee as Defendant No. 1 & 2 and another and the same now stands posted on **06-05-2024 at 10.30 A.M.** before the above Court for your appearance either in person or through your Counsel. If you fail to appear on the above date the matter will be heard exparte.

// By Order of The Hon'ble Court //
Sd/- **Sri. P. Prashant Kumar, Advocate,**
#79, Suryanagar Enclave, Safilguda, Hyderabad-56
Cell: +91 **9849264788.**